**కువైట్ ప్రధానమంత్రితో భారతదేశ ప్రధానమంత్రి భేటీ**

22 డిసెంబర్, 2024

ఈ రోజు కువైట్ ప్రధానమంత్రి షేక్ అహ్మద్ అల్-అబ్దుల్లా అల్-అహ్మద్ అల్-సబాహ్‌తో భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సుదీర్ఘ చర్చలు జరిపారు.

2.ఇరువురు నాయకులు రాజకీయం, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, రక్షణ, భద్రత, ఆరోగ్యం, విద్య, సాంకేతిక పరిజ్ఞానం, సంస్కృతి, ప్రజల మధ్య పరస్పర సంబంధాలు వంటి అనేక రంగాల్లో తమ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రణాళిక గురించి చర్చించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింతగా పెంపొందించవలసిన ప్రాముఖ్యతను వారు గుర్తించారు. ఇంధనం, రక్షణ, వైద్య పరికరాలు, ఫార్మా, ఫుడ్ పార్క్‌ల వంటి రంగాల్లో కొత్త అవకాశాలను అన్వేషించడానికి, కువైట్ పెట్టుబడిదారు సంస్థతో పాటు ఇతర వాటాదారులతో కూడిన ప్రతినిధి బృందాన్ని భారతదేశం సందర్శించాలని ప్రధానమంత్రి ఆహ్వానించారు. సాంప్రదాయక వైద్యం, వ్యవసాయ పరిశోధనా రంగాల్లో కూడా కలిసి పనిచేయడంపై ఇరువురు నేతలు చర్చించారు. వీరు వాణిజ్యం, పెట్టుబడి, విద్య, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయం, భద్రత, సంస్కృతి వంటి రంగాల్లో ఉమ్మడిగా పనిచేసే గ్రూప్‌లను ఏర్పాటు చేయడానికి, జాయింట్ కమిషన్ ఫర్ కోఆపరేషన్ (JCC) ఇటీవల సంతకం చేసిన ఒప్పందాన్ని స్వాగతించారు. ఈ గ్రూప్‌లు ఇప్పటికే ఆరోగ్యం, కార్మిక శక్తి, హైడ్రోకార్బన్ రంగాలకు చెందిన JWGలతో అనుసంధానం చేయబడ్డాయి.

3.చర్చల అనంతరం నాయకులు ద్వైపాక్షిక ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసారు, వాటిని ఇచ్చిపుచ్చుకున్నారు. వీటిలో రక్షణ రంగంలో సహకారంపై అవగాహన ఒప్పందం, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం, క్రీడా రంగంలో సహకారంపై కార్యనిర్వాహక కార్యక్రమం, అంతర్జాతీయ సౌర కూటమిలో కువైట్ చేరడానికి ముసాయిదా ఒప్పందం ఉన్నాయి.

4. భారతదేశాన్ని సందర్శించవలసిందిగా కువైట్ ప్రధానమంత్రిని ప్రధానమంత్రి మోదీ ఆహ్వానించారు.

**కువైట్ సిటీ**

**22 డిసెంబర్, 2024**